రాజుకు నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య

బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా రాజు

వేలేరు, సెప్టెంబర్ 23 : బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా పీచర గ్రామానికి చెందిన మారబోయిన రాజు, మండల కో ఆర్డినేటర్‌గా మల్లికుదుర్ల గ్రామానికి చెందిన గోవింద సురేశ్‌ను పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రాజయ్య నియమించారు. సోమవారం రాజుకు నియామకపత్రం అందించారు. వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మండల అధికార ప్రతినిధిగా, మండల కో ఆర్డినేటర్‌గా నియమించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ల్యాదెళ్లలో వైద్య శిబిరం

దామెర, సెప్టెంబర్ 23 : మండలంలోని ల్యాదెళ్లలో సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. విష జ్వరాలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు డాక్టర్ కాళీప్రసాద్, శ్రీరాంరెడ్డి, రాజ్‌కుమార్, బత్తుల సుమంత్, వైద్యులు కిషన్‌రావు, తహర్‌మసూద్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు 139 దరఖాస్తులు

- అర్జీలు వెంటనే పరిష్కరించాలి
- కలెక్టర్ ప్రావీణ్య

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, సెప్టెంబర్ 23 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై 139 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బాధితులు తమ సమస్యలను కలెక్టర్, అధికారులకు విన్నవించారు. ఇందులో ప్రధానంగా జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించి 40, హనుమకొండ ఆర్డీవో 22, జీడబ్ల్యూఎంసీ 10, పరకాల ఆర్డీవో 6, ఎంజీఎం 6, డబుల్ బెడ్‌రూమ్‌లు 4, జిల్లా సంక్షేమాధికారికి సంబంధించినవి 3, మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితులు, ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల ఉన్నతాధికారులు వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో వైవీ గణేశ్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ హెల్ప్‌డెస్క్

హెల్ప్‌డెస్క్ నిర్వాహకులను వివరాలు అడుగుతున్న కలెక్టర్

కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. సీనియర్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి.. గోపాలపురం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ఇందులో ప్రతి సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి వచ్చే వృద్ధులు, మహిళలు, నిరక్షరాసులకు ఉచితంగా దరఖాస్తులు రాయనున్నట్లు కార్యదర్శి తేరాల యుగేంధర్ తెలిపారు. రాష్ట్రంలో ఈ డెస్క్ మొట్టమొదటిదన్నారు. కొందరు దరఖాస్తులు రాసి సొమ్ము చేసుకుంటున్నారని, దీన్ని నివారించేందుకు హెల్ప్‌డెస్ ప్రారంభించామన్నారు. ఈ డెస్క్‌ను కలెక్టర్ సందర్శించారు. వీరికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ ఏవో సత్యనారాయణను ఆదేశించారు. అసోసియేషన్ నాయకులు మార్క రవీందర్‌గౌడ్, సీతారామారావు, శివాజీ, కంజపురం దామోదర్, కొండబత్తుల రాజేందర్ పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్‌పై నజర్

గ్రేటర్‌లో 62 చెరువులు, కుంటలపై సర్వే
ఇరిగేషన్ శాఖకు బాధ్యతల అప్పగింత
సర్వే ప్రక్రియకు రూ.28లక్షల మంజూరు

వరంగల్, సెప్టెంబర్ 23 : గ్రేటర్ కార్పొరేషన్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై దృష్టిసారించింది. వరంగల్, ఖిలావరంగల్, హనుమకొండ మండలాల పరిధిలో గుర్తించిన 62 చెరువులు, కుంటలపై సర్వే చేయించాలని నిర్ణయించింది. సర్వే బాధ్యతలను ఇరిగేషన్ శాఖకు అప్పగించింది. దీని కోసం బల్దియా జనరల్ ఫండ్ నుంచి రూ.28లక్షలు మంజూరు చేసింది. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జియోగ్రాఫికల్ సర్వే చేసి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల హద్దులు నిర్ధారిస్తే, ఆ పరిధిలో నిర్మాణాల లెక్కలను బల్దియా టౌన్ అధికారులు తేల్చనున్నారు. అయితే ఇప్పటికే గ్రేటర్‌లోని చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురై కాలనీలు ఏర్పడ్డాయి. కబ్జాలపై హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'హైడ్రా' మాదిరిగా రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసే ఆలోచనలు ఉన్నాయన్న వాదనలు జోరుగా వినిపిస్తున్న నేపథ్యంలోఎఫ్‌టీఎల్ పరిధిలో స్థలాలు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు వణికిపోతున్నారు. గతంలో గ్రేటర్ అధికారులు నగరంలోని నాలుగు ప్రధానమైన బంధం చెరువు, చిన్న వడ్డేపల్లి, కట్టమల్లన్న, భద్రకాళీ చెరువులపై ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ప్రస్తుతం హైడ్రా ప్రకంపనల నేపథ్యంలో పూర్తి స్థాయి నివేదికలు పంపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో గ్రేటర్ 3 మండలాల పరిధిలోని 62 చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందిస్తున్నారు. దీనికి రూ.28లక్షలను బల్దియా సాధారణ నిధుల నుంచి మంజూరు చేసింది.

హద్దుల ఏర్పాటులో అలసత్వం

నగరంలోని చెరువుల ఎఫ్‌టీఎల్ హద్దులు, బఫర్ జోన్లను నిర్ధారించడంలో ఇరిగేషన్, ల్యాండ్ సర్వే శాఖ అధికారులు అలసత్వం వహించారు. ఇప్పుడు హడావుడిగా సర్వేకు సిద్ధమయ్యారు. ఇప్పటికే అనేక చెరువులు, కుంటలు కాలనీలుగా మారాయి. గతంలో ప్రజా సంఘాలు, సంస్థలు ఎఫ్‌టీఎల్ పరిధిలో వెలుస్తున్న నిర్మాణాలపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో లోకాయుక్తను ఆశ్రయించిన ఘటనలూ ఉన్నాయి. చెరువులు, కుంటల ప్రస్తుత వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ హద్దులు ఏర్పాటు చేయాలన్న వాదనలు వస్తున్నాయి. అప్పటి హద్దులను తొలగించి రియల్టర్లు ప్లాట్లు చేసి పేద, మధ్యతరగతి ప్రజలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. లక్షల్లో లంచం తీసుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు మంజూరు చేశారు. మరికొన్ని చోట్ల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలను చూసీచూడనట్లు వదిలేశారు.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

అర్జీలు స్వీకరించిన గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, సెప్టెంబర్ 23: బల్దియా గ్రీవెన్స్‌లో బాధితులు అందజేసిన వినతులను సత్వరమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. సోమవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో కమిషనర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కేయూసీ మెయిన్‌రోడ్డు నుంచి ఈద్గా వెళ్లే రహదారిని అభివృద్ధి పనుల పేరిట కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు తవ్వారని, పైన్‌లైన్ పూర్తిగా పగిలిపోయిందని, దీంతో హనుమాన్‌నగర్ కాలనీవాసులం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. ప్రకాశ్‌రెడ్డిపేట గణేశ్‌కాలనీ ప్రధానరోడ్డుపైకి మురుగునీరు వస్తున్నదని, అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. పోస్టల్‌కాలనీలో రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రీవెన్స్‌లో 79వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ విభాగానికి 43, ఇంజినీరింగ్ 23, ప్రజారోగ్యం 6, పన్నుల విభాగాలకు 5, ఎలక్ట్రికల్ విభాగానికి 2 ఫిర్యాదులు వచ్చాయి. ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, రాజయ్య, సీఎంహెచ్‌వో రాజేశ్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, టీపీఆర్వో కోలా రాజేశ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి బిర్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గోదాం, సీఎస్సీ సెంటర్ ప్రారంభం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 23 : రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గ్రేటర్ రెండో డివిజన్ వంగపహాడ్‌లో ధాన్యం, ఎరువులు నిల్వ చేసేందుకు గోదాం, సీఎస్సీ (కామన్ సర్వీస్ సెంటర్)ను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందుతుందన్నారు. కొందరు రైతులకు సాంకేతిక తప్పిదం వల్ల రుణమాఫీ ఆలస్యం అయిందని చెప్పారు. పీఏసీఎస్ చైర్మన్ మేరుగు రాజేశ్‌గౌడ్, వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, కార్పొరేటర్ రవినాయక్, డీసీవో నీరజ, వెంకట్‌రాం నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు, మార్నేని

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

హనుమకొండ, సెప్టెంబర్ 23 : జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో మూడేళ్లుగా ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 516లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న సూమారు 70 పేద దళిత కుటుంబాలకు నివాస స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ భూములకు హద్దులు నిర్ణయించాలని, భూ కబ్జాదారుల నుంచి భూములను కాపాడి భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావు, నాయకులు దాసు, రాకేశ్, మొగిలి, మధున, జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

ఎల్కతుర్తి చౌరస్తాను సుందరంగా ఆధునీకరిస్తాం

- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్‌తో కలిసి పరిశీలన

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 23 : జిల్లాకు ముఖ ద్వారంగా ఉన్న ఎల్కతుర్తి చౌరస్తాను సర్వాంగ సుందరంగా ఆధునీకరిస్తామని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి సోమవారం ఎల్కతుర్తి చౌరస్తాలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్‌ను మంత్రి పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్, గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో చర్చించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎల్కతుర్తి చౌరస్తాను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడున్న వారి ఉపాధికి ఆటంకం కలుగకుండా చూస్తామన్నారు. ఎల్కతుర్తిలోని ప్రభుత్వ భూములను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు బస్టాండ్ ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఆర్డీవో వెంకటేశ్, ఆర్ఎం విజయ్‌భాను, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముల్కనూరు ప్రజాగ్రంథాలయం సందర్శన

భీమదేవరపల్లి: మండలంలోని ముల్కనూరు ప్రజాగ్రంథాలయాన్ని సోమవారం రాత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ప్రజాగ్రంథాలయం దశాబ్ది ఉత్సవాలకు తాను హాజరుకాకపోవడం దురదృష్టకరమన్నారు. మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్‌గుప్తా, చిదురాల స్వరూప, ఊసకోయిల ప్రకాశ్, జక్కుల అనిల్, ప్రజాగ్రంథాలయం నిర్వాహకులు తాళ్ల వీరేశం, ఎదులాపురం తిరుపతి, గొల్లపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఎల్కతుర్తి చౌరస్తాలో పనులపై చర్చిస్తున్న మంత్రి పొన్నం

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి : ఎమ్మెల్యే రేవూరి



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

పరకాల, సెప్టెంబర్ 23 : అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. నడికూడ మండలంలోని పులిగిళ్ల గ్రామంలో రూ.1.54కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. గ్రామాల్లోని ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాస్తున్నదన్నారు.

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

దళితులపై దాడులు నివారించాలని ధర్నా

హనుమకొండ, సెప్టెంబర్ 23 : రోజు రోజుకూ దళితులపై అత్యాచారాలు దేశంలో, రాష్ట్రంలో పెరిగి పోతున్నాయని, నివారణకు ప్రత్యేక చట్టాలు తీసుకోరావాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్రాసిటీ కేసులను ముమ్మరం చేసి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలుతో పాటు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలని, ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు త్వరగా భర్తీ చేయాలని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ హస్తం కింద రూ.12లక్షలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు మద్దెల ఎల్లేశ్, మునిగాల భిక్షపతి, శంకర్ నాయక్, కొట్టె వెంకటేశ్ పాల్గొన్నారు.

'అభివృద్ధి పథంలో సహకార సంఘం'

లింగయ్య కుటుంబానికి చెక్కు అందజేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

ధర్మసాగర్, సెప్టెంబర్ 23 : ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో సీఈవో రాజిరెడ్డి అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో రూ.కోటి విలువైన పనులు ప్రగతి పథంలో ఉన్నాయని తెలిపారు. త్వరలోనే నూతన డీసీపీ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించబోతున్నట్లు పేర్కొన్నారు. రైతులు సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంఘం సంవత్సర నివేదికను వెల్లడించారు. వైస్ చైర్మన్ యాదకుమార్, డైరెక్టర్లు లెనిన్, విజయ, అమరేందర్ రెడ్డి, కనుకరాజ్, భిక్షపతి, రాజయ్య, రమేశ్, వీరయ్య పాల్గొన్నారు.

ఇద్దరు సీఐల బదిలీ

సుబేదారి, సెప్టెంబర్ 23 : ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిశోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ సీసీఎస్‌లో పనిచేస్తున్న అబ్బయ్య నర్మటకు, సాయిరమణ దుగ్గొండికి బదిలీ అయ్యారు. ఇంతెజార్‌గంజ్‌లో పనిచేస్తున్న ఎస్సై చింత రాజు కొడకండ్లకు, వరంగల్ ట్రాఫిక్ నుంచి రాజన్‌బాబును జనగామకు బదిలీ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

'మాజీ ఎమ్మెల్యే రాజయ్య హౌస్ అరెస్ట్ అనైతికం'

వేలేరు, సెప్టెంబర్ 23 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ దవాఖానల్లో వైద్య పరిస్థితులపై అధ్యయనం చేయడానికి వెళ్తున్న స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్యను హౌస్ అరెస్ట్ చేయడం అనైతికమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని బీఆర్ఎస్ మండల నాయకుడు కొయ్యడ మహేందర్ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైదరాబాద్ గాంధీ దవాఖాన సందర్శనకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్రంలో వైద్యారోగ్య పరిస్థితులు కుంటుపడ్డాయని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్ఎస్ నాయకులు ఎత్తి చూపుతారనే భయంతోనే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారన్నారు.

సీజనల్ వ్యాధులను నియంత్రించాలి

వరంగల్, సెప్టెంబర్ 23 : సీజనల్ వ్యాధుల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని డీఎంహెచ్‌వో లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటా జ్వర సర్వే చేస్తున్న ఆరోగ్య సిబ్బంది దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వివరిస్తున్న విధానాలను పాటించాలన్నారు. యజమానులు తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని కోరారు.

టీచర్ల రేషనలైజేషన్ జీవోను ఉపసంహరించుకోవాలి

వేలేరు, సెప్టెంబర్ 23 : టీచర్ల రేషనలైజేషన్ జీవోను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. సోమవారం టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు గంటె సదానందం ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఇటీవల టీచర్ల సర్దుబాటుకు జీవో 25ని విడుదల చేసిందని, ఇది పూర్తిగా ఉపాధ్యాయుల హక్కులకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. జెన్నయ్య, సత్తార్, సదానందం, హరిలాల్ పాల్గొన్నారు.

నేడు హసన్‌పర్తిలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

హసన్‌పర్తి, సెప్టెంబర్ 23 : హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

బొడ్డెమ్మ వేడుకలు షురూ

శాయంపేట, సెప్టెంబర్ 23 : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాల పండుగ బొడ్డెమ్మ వేడుకలు సోమవారం షురూ అయ్యాయి. తొమ్మిది రోజుల పాటు బొడ్డెమ్మను బాలికలు, మహిళలు ఉత్సాహంగా ఆడుతారు. మండలంలోని సూరంపేట హనుమాన్ ఆలయంలో మహిళలు పుట్టమట్టితో బొడ్డెమ్మను చేసి ఆట ఆడారు.

'డ్రగ్స్‌రహిత సమాజాన్ని నిర్మించాలి'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 23 : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక భూమిక పోషించాలని వరంగల్ జిల్లా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ సైదులు పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కాలేజీలో మత్తు పదార్థాల నియంత్రణపై ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి గోపాల్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ సురేశ్, రవీందర్, ప్రముఖ గాయకుడు ఇనుగుర్తి మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రేణుకుంట్ల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన నిర్మాణ కార్మికులు

కాజీపేట, సెప్టెంబర్ 23 : కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని నిరసిస్తూ ఉమ్మడి జిల్లాలోని భవన నిర్మాణ రంగ కార్మికులు హైదరాబాద్‌లోని లేబర్ కమిషన్ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లారు. కాజీపేట లేబర్ అడ్డాలో ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి సోమవారం జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు కొండన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి నడరబోయిన సాయికుమార్, జక్కుల రమేశ్, గ్రానైట్ మార్బుల్ నాయకులు బాలశౌరి, ఐలయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆక్రమణలు తొలగించకుంటే భారీ నష్టం

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 23 : అక్రమంగా చెరువులు, కుంటలు, నాలా, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం వల్లే భారీ నష్టం చవిచూడాల్సి వస్తున్నదని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. సోమవారం మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని కట్టిన ముడుపును విప్పి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించడం వల్లే మొన్నటి వర్షాలకు ఖమ్మం జిల్లా పరిస్థితి దారుణంగా మారిందన్నారు. చెరువుల ఆక్రమణ తొలగించకుంటే భారీ విపత్తులు సంభవిస్తాయని చెప్పారు. ఆక్రమణలకు గురికాకుండా నాలాలను, ఉమ్మడి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొంతమంది అర్చకులకు సక్రమంగా వేతనాలు రావడం లేదని, దేవాదాయ, ధర్మాదాయ శాఖతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, డ్యాగల సారయ్య, చెప్యాల ప్రభాకర్, కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఆలయ ఈవో కిషన్‌రావు పాల్గొన్నారు.

మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్

దామెర, సెప్టెంబర్ 23 : వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్ల